Anti-drug awareness programme held at JNTUH

HANS NEWS SERVICE
HYDERABAD

JAWAHARLAL Nehru Technological University Hyderabad (JNTUH) and University College of Engineering Science and Technology Hyderabad (UCESTH) organized an Anti-Drug Awareness Programme on Tuesday in observance of the International Day Against Drug Abuse and Illicit Trafficking, which is celebrated annually on June 26.

Abhish Chakrabarty, the Superintendent of the Narcotics Control Bureau for the Hyderabad Zone, was the chief guest at the event. He addressed the students about the harmful effects of drug abuse, detailing various physical health problems, including organ damage, reduced immunity, and psychological issues. He also discussed mood swings, social isolation, potential job or educational losses, legal consequences such as imprisonment or fines, and the negative impact on financial stability.

Chakrabarty also highlighted the support systems available to drug addicts through both Central and State Governments. The College Principal, Prof. G.V. Narasimha Reddy, emphasized the importance of making students aware of the narcotics trade that occurs across international borders and discussed the challenges involved in controlling drug supply. He conveyed a strong message: "Say 'No' to Drugs."

కోర్ బ్రాంచుల్లో చేరండి

- జేఎన్‌టీయూ ప్రాంగణంలో 21న సదస్సు
- ఎప్‌సెట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఆహ్వానం

ఈనాడు, హైదరాబాద్, కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష రాసి ర్యాంకులు సాధించిన విద్యార్థులు సివిల్.. మెకానికల్.. ఎలక్ట్రికల్ వంటి కోర్ బ్రాంచుల్లో చేరాలని జేఎన్‌టీయూ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈనెల 21న జేఎన్‌టీయూ ప్రాంగణంలో ఉన్నతవిద్యామండలితో కలిసి సంయుక్తంగా సదస్సును నిర్వహించనున్నారు. ఎప్‌సెట్‌లో ర్యాంకులు సాధించిన వారిలో 90శాతం మంది కంప్యూటర్ సైన్స్‌లో చేరాలనుకోవడం, కన్వీనర్ కోటాలో సీటు రాకపోతే ప్రైవేటు కళాశాలలను ఎంపిక చేసుకోవడం వంటి పరిణామాల నేపథ్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సంప్రదాయ కోర్సులైన సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ బ్రాంచ్‌లకు డిమాండ్ ఎప్పుడూ ఉంటుందని వివరించనున్నారు. ఈ సదస్సుకు హాజరుకావాలనుకున్న విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ డాక్టర్ కేవీరావు తెలిపారు.

తెలంగాణ రైజింగ్.. ఇంజినీరింగ్‌కు డిమాండ్

తెలంగాణ రైజింగ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, విదేశీ సంస్థలతో ఒప్పందాలు, పరిశ్రమల స్థాపన, ప్రభుత్వ సమీకృత గురుకుల పాఠశాలల నిర్మాణం, విద్యుత్ లైన్ల ఏర్పాట్లు, రహదారుల నిర్మాణం.. ఆటోమొబైల్, టెక్స్‌టైల్స్ పరిశ్రమలు వస్తున్నాయి. వీటిల్లో ఇంజినీరింగ్ నిపుణులు మాత్రమే అర్హులు. వచ్చే నాలుగేళ్లలో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో కనిష్ఠంగా 40వేల మంది ఇంజినీర్లకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

మైనర్ డిగ్రీలో సాఫ్ట్‌వేర్ పరిజ్ఞానం

సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ బ్రాంచులు చదివేవారు సైబర్‌భద్రత, మిషన్ లర్నింగ్‌లనూ నేర్చుకోవచ్చు. కంప్యూటర్ సైన్స్‌ను మైనర్ డిగ్రీగా అభ్యసించేందుకు అవకాశముంది. కోర్ బ్రాంచులకు ఆదరణ పెంచేందుకు జేఎన్‌టీయూ అధికారులు ప్రణాళికలను రూపొందిస్తున్నారు. ఇంటర్న్‌షిప్ అవకాశాలు ఇవ్వాలని కంపెనీల సీఈవోలతో చర్చిస్తున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కొత్త పరిణామాలను తెలుసుకునేందుకు అవగాహన సదస్సు ఉపయోగపడనుంది.

ఈ-సెట్ కౌన్సెలింగ్ ప్రారంభం

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ ప్రవేశాల విభాగంలో మంగళవారం ఈ-సెట్ కౌన్సెలింగ్ ప్రారంభమైంది. మొదటిరోజు 280 మంది హాజరయ్యారు. ప్రవేశాల విభాగం డైరెక్టర్ డాక్టర్ బి.బాలునాయక్ పర్యవేక్షణలో ఉద్యోగులు విద్యార్థుల ధ్రువపత్రాలు పరిశీలించారు. ఉదయం 11 నుంచి సాయంత్రం వరకు పరిశీలన కొనసాగింది. ఈనెల 19తో మొదటి విడత పూర్తవుతుందన్నారు.

ఇంజనీరింగ్‌లో మళ్లీ 'నచ్చిన సబ్జెక్టులు'!

దశాబ్దం తర్వాత అమల్లోకి సీబీసీఎస్

సన్నాహాలు చేస్తున్న జేఎన్‌టీయూ

బీటెక్ కొత్త నిబంధనల్లో క్రెడిట్స్ మినహాయింపు

మొక్కుబడి సబ్జెక్టులకూ ఇకపై క్రెడిట్స్ వర్తింపు

హైదరాబాద్ సిటీ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ విద్యార్థులు తాము చదువుతున్న కోర్సుల్లోని కొన్ని సబ్జెక్టులకు బదులు, ఇతర కోర్సుల్లో నచ్చిన సబ్జెక్టులను ఎంచుకోవచ్చు. అలాగే తమకు నచ్చని లేదా కఠినంగా ఉన్న సబ్జెక్టుల నుంచి మినహాయింపు కూడా పొందవచ్చు. ఈ విధానాన్ని 'చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ (సీబీసీఎస్)' అంటారు. విద్యార్థులకు ఎంతో ఉపయుక్తమైన ఈ విధానాన్ని దాదాపు దశాబ్దం తర్వాత జేఎన్‌టీయూ మళ్లీ తెరపైకి తెచ్చింది. ఈ విద్యా సంవత్సరం(2025-26) నుంచి సీబీసీఎస్‌ను అమలు చేసేందుకు కొత్త మార్గదర్శకాల (ఆర్25)ను రూపొందిస్తోంది. వాస్తవానికి

మిగతా 3వ పేజీలో...

ఇంజనీరింగ్‌లో మళ్లీ 'నచ్చిన సబ్జెక్టులు'!

(మొదటి పేజీ తరువాయి)

మూడు సంవత్సరాల నుంచి జేఎన్‌టీయూలో అమలవుతున్న సీబీసీఎస్‌ను కేంద్ర ప్రభుత్వం 2018 నుంచి దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టింది. విద్యార్థులకు ప్రయోజనకరమైన సీబీసీఎస్ దేశవ్యాప్తంగా అమల్లోకి రాగా, జేఎన్‌టీయూ పరిధిలో మాత్రం అప్పటి ఉన్నతాధికారులు నీరుగారుస్తూ వస్తారు. పరిణామంగా విద్యార్థులు తమకు నచ్చిన సబ్జెక్టులను ఎంచుకోలేక, నచ్చని సబ్జెక్టుల్లో పాస్ కాలేక ఏళ్ల తరబడి బ్యాక్‌లాగ్ బరువును మోస్తూనే ఉన్నారు. మంగళవారం జేఎన్‌టీయూలో జరిగిన బోర్డ్ స్టడీస్ చైర్మన్ల సమావేశంలో ఆర్-25 నిబంధనల్లో సీబీసీఎస్ అమలు, క్రెడిట్స్ మినహాయింపు, కోర్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌ల్లో మైనర్ డిగ్రీ ప్రవేశపెట్టడం వంటి అంశాలకు ఆమోదం లభించింది.

క్రెడిట్స్ మినహాయింపుతో బీటెక్ డిగ్రీ..

బీటెక్ విద్యార్థులు చదివే ప్రతి సబ్జెక్టుకు కొన్ని క్రెడిట్స్ ఉంటాయి. డిగ్రీ పట్టా రావాలంటే నిర్దేశిత క్రెడిట్స్‌ను పొందాల్సి ఉంటుంది. 2018 నిబంధనలకు ముందు విద్యార్థులకు క్రెడిట్స్ మినహాయింపు సదుపాయం ఉండేది. సాధారణంగా బీటెక్ విద్యార్థులు నాలుగేళ్ల పాటు సుమారు 40 సబ్జెక్టులు చదువుతారు. క్రెడిట్స్ మినహాయింపు ఉండడంతో వాటిలో ఒకటి లేదా రెండు సబ్జెక్టుల్లో పాస్ కాకపోయినా, కోర్సును ఉండే మొత్తం క్రెడిట్స్‌లో తప్పనిసరిగా ఉండాల్సిన క్రెడిట్స్ లభించిన వారికి డిగ్రీ పట్టా ఇస్తారు. ఉదాహరణకు ఈ ఏడాది నుంచి బీటెక్ కోర్సుకు మొత్తం 164 క్రెడిట్స్ ఉండేలా ఉన్నతాధికారులు

కొత్త మార్గదర్శకాలను రూపొందిస్తున్నారు. అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) నిబంధనల మేరకు డిగ్రీ పొందడానికి కనీస క్రెడిట్స్ 160 ఉంటే సరిపోతుంది. దీంతో జేఎన్‌టీయూ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో చదివే బీటెక్ విద్యార్థులు తమ బ్యాక్‌లాగ్ (పాస్ కాని) సబ్జెక్టుల్లో ఒకటి లేదా రెండు సబ్జెక్టుల నుంచి మినహాయింపు పొందేందుకు మార్గం సుగమం అవుతుంది. క్రెడిట్స్ మినహాయింపు ఇవ్వడంతో విద్యార్థులకు మేలు జరగడమేకాదు విద్యార్థి సుమారు ప్రతిభను పెంపొందిస్తుంది.

కోర్ ఇంజినీరింగ్ సబ్జెక్టులతోనూ మైనర్ డిగ్రీలు చేసే కనీసం విద్యార్థులకు జేఎన్‌టీయూ అవకాశం కల్పిస్తోంది. అంతేకాదు. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెటలర్జీ, కెమికల్ ఇంజనీరింగ్ తదితర కోర్ బ్రాంచీల విద్యార్థులు సుమారు 18 క్రెడిట్స్ పొందేలా వేరే కోర్సుల్లోని సబ్జెక్టులతో మైనర్ డిగ్రీ చేసుకోవాలని సూచిస్తోంది. దీంతో విద్యార్థులు తమ అభిరుచి మేరకు కోర్సులు/సబ్జెక్టులను ఎంచుకొని సంతోషంగా రెండు డిగ్రీలు పొందేందుకు వీలవుతుందని అధికారులు చెబుతున్నారు.

ఆ కోర్సులు ఇకపై మొక్కుబడి కాదు..

బీటెక్ విద్యార్థులకు ఇంజనీరింగ్ సబ్జెక్టులతో పాటు పర్యావరణ శాస్త్రం, భారత రాజ్యాంగం, మానవ విలువలు వంటి సబ్జెక్టులు ఉంటాయి. అయా అంశాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రవేశపెట్టిన తప్పనిసరి నాన్ క్రెడిట్ సబ్జెక్టులను విద్యార్థులు మొక్కుబడిగా భావిస్తున్నారు. దీంతో వచ్చే ఏడాది నుంచి తప్పనిసరి సబ్జెక్టులకూ 0.5-1 క్రెడిట్ ఇవ్వాలని అధికారులు భావిస్తున్నారు. దీంతో తప్పనిసరి సబ్జెక్టులను కూడా అర్థంచేసుకోవడం విద్యార్థులను ప్రోత్సహించినట్లు అవుతుందని అంచనా వేస్తున్నారు. భవిష్యత్తు ఇంజినీర్లలో ప్రపంచస్థాయి నైపుణ్యాలతో పాటు మానవ విలువలను కూడా పెంపొందించేలా నూతన మార్గదర్శకాలు (ఆర్25) రూపొందిస్తున్నామని, ఉపకులపతి సూనల్ మేరకు నెలాఖరులోగా కొత్త నిబంధనలను విడుదల చేస్తామని జేఎన్‌టీయూ అకడమిక్ వ్యవహారాల డైరెక్టర్ విజయమాత్రి ప్రసాద్ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.

కౌన్సెలింగ్ హాల్‌లో వేచి ఉన్న అభ్యర్థులు

టీజీ ఈసెట్ కౌన్సెలింగ్ మొదలు

- తొలిరోజు 3,018 మంది అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన
- సహాయక కేంద్రాల్లో వసతుల లేమి

హైదరాబాద్ సిటీ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ సెట్‌లో ర్యాంకులు పొందిన అభ్యర్థులకు కౌన్సెలింగ్ ప్రక్రియ మంగళవారం ప్రారంభమైంది. రాష్ట్ర వ్యాప్తంగా సాంకేతిక విద్యాశాఖ ఏర్పాటు చేసిన 20 సహాయక కేంద్రాల్లో నిర్వహిస్తున్న సర్టిఫికేట్ వెరిఫికేషన్ కార్యక్రమం తొలిరోజు 3,018 మంది అభ్యర్థులు హాజరయ్యారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆరు హెల్ప్‌లైన్ కేంద్రాలు ఉండగా, కౌన్సెలింగ్ నిర్వహించిన వసతులు లేకపోవడంతో ధ్రువపత్రాల పరిశీలనకు వెళ్లిన అభ్యర్థులు ఇబ్బందులు పడ్డారు. జేఎన్‌టీయూహెచ్‌లోని అభ్యర్థులు పేరిట్ల గమిలో స్టాల్ ఏర్పాటు చేసి వసతులు కల్పించడంతో అభ్యర్థులు ఇబ్బందులకు లోనయ్యారు. పరిధిలో కౌన్సెలింగ్ హాల్లో కూలింగ్ ఫ్యాన్లు లేకపోవడం మరికొన్ని అభ్యర్థులు వెంట వచ్చిన తల్లిదండ్రులు ఫైళ్లు అందిస్తూ ఉన్నారు. ఎండవేడిమి ఎక్కువగా ఉండడంతో అస్వస్థతకు గురయిన అభ్యర్థులు పడ్డారు.